**TELUGU (007)_MS_X_2023-24**

**Class: X – 2023-2024**

**Time:3Hrs** **Max.Marks:80**

## విభాగము-'ఎ' (Section-A)

**I. క్రింది గద్యాంశాలను చదివి,ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి.** **5×2=10**

**(i) స్వామీ! కాశీక్షేత్రం ఎక్కడ ఉంది అని ఎవరిని అడిగాడు?**

ఇ) అవధూత

**(ii) "చిత్రవిచిత్రము నాచు రూపాత్మకము అయిన విశ్వమే జగన్మాత స్వరూపమన్న దృఢభావన" అనేది ఎవరి కోరికతో సమానం?**

ఇ) గురుపత్ని కోరిక

**(iii) దేనితో చేయబడిన బోమ్మరిల్లు కావాలని గురుపుత్రిక కోరింది?**

ఇ) దంతం

**(iv) కాశీయాత్రా విధానం గురించి త్వష్టకు చెప్పినది ఎవరు?**

అ) అవధూత

**(v) పై పేరాలో పేర్కొన్న క్షేత్రమేది?**

ఆ) కాశీ క్షేత్రం

లేదా **(OR)**

**ప్రశ్నలు:**

**i) విశ్వేశ్వరయ్య ఏ హార్బరుకు వెళ్ళే అంతరాయాన్ని తొలగించారు?**

అ) విశాఖపట్నం

**ii) ఏ సందర్భంగా భారత ప్రభుత్వం విశ్వేశ్వరయ్య ఫోటోతో తపాలా బిళ్ళ విడుదల చేసింది?**

ఆ) శత జయంతి

**iii) భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం ఏది?**

ఆ) భారతరత్న

**iv) సుక్కూరు ఏ రాష్ట్రంలో ఉంది?**

ఆ) సింధు

**v) విశ్వేశ్వరయ్య దివానుగా ఎక్కడ పనిచేశారు?**

అ) మైసూరు

## విభాగము- 'బి' (Section-B)

**2. క్రింద విషయాన్ని వివరిస్తూ మిత్రుడుకి లేఖ వ్రాయండి. 1×5=5**

విశాఖ జిల్లా అనకాపల్లికి చెందిన శ్రీకర్ ఢిల్లీలో ఉన్న తన మిత్రుడు అభినవ్‌కు వారి పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవం ఎట్లా జరుపుకున్నారో వివరిస్తునట్లుగా లేఖ వ్రాయుము.

లేదా **(OR)**

అవయవదానం ఆవశ్యకతలను వివరిస్తూ పత్రికాసంపాదకునికి లేఖ వ్రాయండి.

**3. క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి. 1×7=7**

**i)** పర్యావరణ పరిరక్షణ **ii)** విద్యార్థులు క్రమశిక్షణ

**iii)** స్వచ్ఛ భారత్ **iv)** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

## విభాగము- 'సి' (Section-C)

**4. సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 4×1=4**

**i) బహుళము అనగానేమి?**

ఇ) సంధి నిత్యం,వికల్పం,నిషేదం,అన్యవిధములుగా జరుగుట

**ii) "త్రికములు అనగా.....**

ఇ) ఆ,ఈ,ఏ లు

**iii) రుగాగమ సంధికి ఉదాహరణ**

ఆ) జవరాలు

**iv) ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ**

అ) నట్టిల్లు ఆ) పుట్టిల్లు ఇ) చిట్టిచర ఈ) కట్టమీద

**v) తత్సమ శబ్దాలు అనగానేమి?**

అ) సంస్కృత శబ్దాలు ఆ) అచ్చతెలుగు శబ్దాలు

ఇ) సంస్కృతం నుండి తెచ్చుకొని కొన్ని మార్పులుచేసినవి ఈ) ఇవేవీకాదు

**5. ఛందస్సుకు చెందిన క్రింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి వ్రాయండి. 4×1=4**

**స్ఫురతర కీర్తిమంతు లగుపుత్రులఁగాంచినఁగాక మూఢ ము**

**i) పై పద్యపాదం ఏ వృత్తానికి చెందినది?**

ఇ) చంపక మాల

**ii) పై పద్యపాదంలో గల గణాలు ఏవి?**

ఆ) న, జ, భ, జ, జ, జ, ర

**iii) పై పద్యపాదంలో యతి మైత్రి ఎన్నో అక్షరం?**

ఇ) 11వ అక్షరం

**iv) పై పద్యపాదంలోని అక్షరాలెన్ని?**

ఆ) 21 అక్షరాలు

**v) పై పాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని**

ఈ) 7

**6. క్రింది ప్రశ్నలకిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. 2×1=2**

**i) పద్మము నాభియందు కలవాడు – సమాస పదం ఏది?**

ఈ) పద్మనాభుడు

**ii) రేయీపగలు – ఏ సమాసం**

ఈ) ద్వంద్వ సమాసం

**iii) నాలుగు కాళ్ళు – ఏ సమాసం**

ఇ) ద్విగు సమాసం

**7. క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని వ్రాయండి. 2×1=2**

**i) ఉపమాలంకారంలోని అంగములు ఏవి?**

ఈ) పై వన్నీ

**ii) మా అక్క తాటిచెట్టంత పొడవు వుంది........ ఇందు గల అలంకారం?**

ఇ) అతిశయోక్తి అలంకారం

**iii)) శత్రువులను,మిత్రులను,విపత్తులను**
**జయింపుము,రంజిపుము,భంజింపుము. -దీనిలోని అలంకారాన్ని గుర్తించండి.**

అ) క్రమాలంకారం

**8. క్రింది జాతీయాలలో రెండింటికి అర్థములు రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి. 2×2=4**

అ) వీనుల విందు

ఆ) కొరివితో తల గోకుకొను

ఇ) శ్రీరామరక్ష

ఈ) ఆబాలగోపాలం

**9. క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి. 2×1=2**

**i)** పెనం మీద నుండి పొయ్యి మీద పడడం

**ii)** తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు

**iii)** పొరుగింటి పుల్లకూర రుచి

**iv)** మింగమెతుకు లేదు మీసాలకు  సంపెంగనూనె.

10. **క్రింది పదాలకు  సరైన పర్యాయ పదాలు ఎన్నుకొని రెండు వ్రాయుము. 2×1=2**

**i)** కృషి

అ) వ్యవసాయం,పని ఆ) సేద్యము,సాగు

ఇ) వ్యవసాయము,సేద్యము ఈ) శ్రమ, సాంద్రత

**ii)** **పురము**

అ) నగరము,పట్టణము

**iii)** **స్త్రీ**

ఆ) ఇంతి,పడతి

## విభాగము- 'డి' (Section-D)

11. **క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. 1×2=2**

**i)** ''ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మననేస్తాలు''- అనే వాక్యంతో మీరు ఏకీభవిస్తారా?ఎందుకు?

జ. పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు. ఒంటరిగా ఏమీతోచక ఖాళీగా కూర్చొని వుంటే పుస్తకాలు మంచిగా ఉపయోగపడతాయి.పుస్తక పఠనంతో,పరిశీలనాశక్తి,కొత్త విషయాలుతెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది. నూతన విషయాలు తెలుస్తాయి.జ్ఞానం, వివేకం,ఆలోచన, విచక్షణ పెంచేవిధంగా పుస్తకాలు దోహదపడతాయి.ఒంటరితనం పోగొడతాయి.మిత్రుని వలె సలహాలు ఇచ్చి నడిపిస్తాయి.

**ii)** **మహిళావరణం రచయిత్రులు ఏఏ రంగాలకు చెందిన స్త్రీల వివరాలుసేకరించాలనుకున్నారు.**

సంపాదకులు **మహిళావరణం** అనే గ్రంథాన్ని రూపొందించారు.ఇందులో వివిధ రంగాలకు సంబంధించిన మహిళామూర్తులను సేకరించాలనుకున్నారు. గడిచిన కాలంలో స్త్రీలుచేసిన ఉద్యమాలు ఎన్నో  ఉన్నాయి. మొదటిసారిగా స్త్రీ విద్య కోసం ఉద్యమించిన స్త్రీలూ, ఉద్యమాల్లో చేరి జైలుకి వెళ్ళేందుకు తెగించినస్త్రీలు, నాటకం,సినిమా, రేడియో,వంటి రంగాలలోకి మొదటి సారి అడుగిడిన స్త్రీలు ,డాక్టర్లు,శాస్త్రవేత్తలూ, మొదలైన రంగాలకు చెందిన స్త్రీల వివరాలను సేకరించాలనుకున్నారు.

**12.** **క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×4=4**

**i)** **'అర్థనాశం,మనస్తాపం,గృహమందలి దుశ్చరితం,వంచన,పరాభవం' - ఈ పదాల గురించి మీరే రకంగా అర్థం చేసుకున్నారో రాయండి.**

జ. బుద్ధిమంతుడైనవాడు కొన్ని విషయాలు బయటకి చెప్పకూడదని పెద్దలు చెబుతారు అవి-

**అర్థనాశం-** అర్థం అంటే ధనం.నాశం అంటే నష్టపోవడం.అర్థనాశం అంటే ధనాన్ని నష్టపోవడం అని అర్థం.మనం డబ్బు పోగొట్టుకున్న విషయం నలుగురికీ తెలిస్తే,అందరిలో చులకన అవుతాము.

**మనస్తాపం** - మనస్సు అంటే హృదయం.తాపం అంటే బాధ.మనస్తాపం అంటే మనసులోని

బాధ అని అర్థం.అందరికీ మన బాధలు చెప్పుకోవడం వల్ల నలుగురిలోను చులకన అవుతాం.

**గృహమందలి దుశ్చరిత** - ఇంటిలోని చెడ్డనడవడి అని దీని అర్థం.కుటుంబంలోని సమస్యను బయట నలుగురికీ తెలిసేలా చేసుకోకూడదు.

**వంచన** - వంచన అంటే మోసం అని అర్థం.నేటి సమాసంలో ఎంతో మంది వంచనకు గురౌతున్నారు. మనం ఏదైనా సందర్భంలో మోసపోతే,దానికి సంబందించిన ప్రభుత్వ శాఖల వారికి తెలియజేసి,తగిన పరిష్కారం పొందాలేగానీ నలుగురికీ తెలియజేసి మరింత మోసపోకూడదు.

**పరాభవం** - పరాభవం అంటే అవమానం అని అర్థం.మనకు జరిగే పరాభవాలను నలుగురికీ చెప్పుకోకూడదు.విద్యలో సరిగ్గా రాణించకపోతే,తోటివారు పరాభవించవచ్చు.తీసుకున్నఅప్పును సమయానికి తీర్చకపోతే,అప్పు ఇచ్చినవారు పరాభవించవచ్చు.ఇలాంటి సందర్భాలలో ఆ పరాభవాలు మరల.జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలేగాని నలుగురికీ తెలియజేయకూడదు.

**ii) "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.**

జ. పల్లెటూళ్ళు దేశ హృదయాల వంటివి. ఒకప్పుడు పల్లెటూళ్ళు ప్రశాంతతకు మారుపేరుగా నిలిచాయి. కాని ఇప్పుడు పల్లెటూళ్ళు కనీస సౌకర్యాలు లేక కన్నీళ్ళు పెడుతున్నాయి. కనీస వైద్య సదుపాయాలు కనిపించడం లేదు. వ్యవసాయరంగం లాభసాటిగా ఉండటం లేదు. నీటిసౌకర్యం, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో ఆర్థికాభివృద్ధి మందగించింది.దాంతో ఎంతోమంది ప్రజలు ఉపాధికోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు.వర్షాలు లేక పంటలు పండటంలేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
అందువల్లనే పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయని కవి వివరించారు.

**13. క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6**

i) బుద్ధిమంతుడు సత్వరముగ ధర్మము సమాచరించవలెను.

**ii) సామ్యాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు.**

**పరిచయం** - ఈ వాక్యం ఓల్గా,వసంత కన్నాబిరాన్,కల్పన కన్నాబిరాన్ సంపాదకత్వంలో వెలువడిన 'మాహిళావరణం' అనే గ్రంథం నుండి గ్రహింపబడిన 'మా ప్రయత్నం' అనే పాఠంలోనిది.

**సందర్భం** - సామ్యాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. అయితే ప్రస్తుతం గ్రంథ సంపాదకులు అనేక రంగాలలో రాణించిన మహిళలతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ ఇంటర్వ్యూల్లో స్త్రీలు చరిత్ర నిర్మాతలుగా నేడు ప్రధాన పాత్రను పోషిస్తున్నారనే విషయం అర్థమైందని వివరించిన సందర్భంలోనిది.

**వివరణ** - సామ్యాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకడంలేదని భావం.

**iii) "అయితే యీ రూపాయిని గుణించి అణాలు చెయ్యి.**

**పరిచయం** - ఈ వాక్యం బోయి భీమన్న చే రచించబడిన 'జానపదుని జాబు' అనే పాఠ్యభాగంలోనిది.

**సందర్భం** - అన్న చెల్లెలికి రూపాయిలగుణకారంలో వివరించే సందర్భంలో వారి తల్లి పలికిన మాటలివి.

**వివరణ** - కవి చెల్లెలికి రూపాయల్ని అణాలు చేయాలంటే ఏమిచెయ్యాలి? అని అడిగాడు. 'దుకాణం దగ్గరికివెళ్ళి మార్చాలి అన్నాడు తమ్ముడు. 'కాదు పదహారు పెట్టిగుణించాలి అన్నది చెల్లులు. పిల్లలతో ఆనందంగా గడపడానికి తమ్ముడి పక్షం వహించిన అమ్మ 'అయితే ఈ రూపాయినిగుణించి అణాలు చేయి' అంటూ ఒక రూపాయిని చెల్లిదగ్గరకు దొర్లించింది.

**iv) "అదృష్టవంతునికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు!"**

**పరిచయం** - ఈ వాక్యం పులికంటి కృష్ణారెడ్డి రచించిన 'కథావాహిని' నుండి స్వీకరించిన 'గోరంత దీపాలు' అనే పాఠంలోనిది.

**సందర్భం** - వృద్ధుడు తన దగ్గరకు వచ్చి వెళ్ళిపోతున్న కుర్రాడిని చూస్తూ అలాగే ఉండిపోయాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన రచయితను గమనించలేదు. తరువాత గమనించి,ఎప్పుడొచ్చావ్ బాబూ! అని అడుగుతాడు.అప్పుడు రచయిత వృద్ధునితో పలికే సందర్భంలోనిది.

**భావం** - అభిషేకం అంటే భగవంతునికి చేయించే పవిత్రమైన స్నానం.పట్టుదలతో చదివి, మంచి ఉద్యోగం చేస్తున్న యువకుడిని చూసి వృద్ధుడు పెట్టుకున్న కన్నీరు కూడా పవిత్రమైనదే అని భావం.

14. **క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయండి.** **1×6=6**

**i)** మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నిన్నుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు, నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

**అన్వయక్రమం**-మా సర్దారుఁడు,తొందరన్+పడి,అసత్,మార్గంబునన్,పోయెన్,ఈదోసంబున్, కని,నొచ్చుకోకు,ఇప్పుడు+ఎ,నినున్,నీ గృహంబు,చేర్చు+దున్,నా సైన్యంబును, దోడు+కాన్, పనిచెదన్, నా+తల్లి+కాన్,తోడు+కాన్,దోసిళ్లన్,నడిపించు+దున్, నీ కనుల+అందున్,తాల్మిన్, సారింపుమీ(సారించు+ ము+ఈ).

**ప్రతిపదార్థాలు-**

| | |
|---|---|
| మా సర్దారుడు | = మాసర్దారు |
| తొందరన్పడి | = తొందరపడి |
| అసత్ + మార్గంబునన్ | |
| అసన్మార్గంబునన్ | = చెడు మార్గములో |
| పోయెన్ | = పోయెను |

| | |
|---|---|
| ఈదోసంబున్ | = ఈతప్పును |
| కని | = చూచి |
| నొచ్చుకోకు | = బాధచెందకు |
| నిను | = నిన్ను |
| ఇప్పుడే | = ఇప్పుడే |
| నీగృహంబు | = మీ ఇంటికి |
| చేర్తున్ | = చేర్చెదను |
| నాసైన్యంబును | = నాసైన్యమును |
| తోడుగా | = నీకు రక్షగా |
| పనిచెదన్ | = పంపెదను |
| నాతల్లిగా | = నిను నా తల్లిగా భావించి |
| తోడుగా | = నీ తోడుగా ఉండి |
| దోసిళ్ళన్ | = దోసిళ్ళపై |
| నడిపింతు | = నడిపిస్తాను |
| నీ కనుల+అందున్ | |
| నీ కనులయందున్ | = నీకనులలో |
| తాల్మి | = ఓర్పును, సహనాన్ని |
| సారింపుమీ | = ప్రదర్శింపుమా ! |

**భావం-** మా సర్దారు తొందరపాటు వల్ల జరిగిన ఈ దోషానికి బాధపడకు,నిన్ను ఇప్పుడే నీ ఇంటికి చేరుస్తాను.నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను. నా తల్లిగా భావించి నిన్ను దోసిళ్ళపై నడిపిస్తాను.నీ కన్నుల్లోసహనం చూపించు తల్లి.

ii) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి, యన్నమున్
పెట్టు వివేక మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ దరి గొండనృసింహ ! దయాపయోనిధీ !

| | | |
|---|---|---|
| దయాపయోనిధీ | = | సముద్రమంత గొప్పదయ గలవాడా! |
| తరిగొండ నృసింహ | = | తరిగొండ నృసింహదేవా ! |
| ఈశ్వరుడు | = | పరమేశ్వరుడు |
| పట్టుగన్ | = | దృఢంగా |
| తనపాలిట | = | తనపక్షాన |
| ఉండి | = | ఉండి |
| ఇప్పుడు | = | ఈ జన్మయందు |
| ఇచ్చినంతలోన్ | = | తనకు ఒసగినట్టి వానిలో |

| | | |
|---|---|---|
| దీనదేహులను | = | దరిద్రులను |
| తిట్టక | = | కసురుకోకుండా |
| తేటగ | = | ఆప్యాయముగా |
| లాలనచేసి | = | బుజ్జగించి |
| అన్నమున్ | = | అన్నాన్ని |
| పెట్టు | = | పెట్టునటువంటి |
| వివేకి | = | వివేకవంతుడు |
| మానసమున్ | = | తన మనస్సును |
| పెంపొనరించుచు | = | అతిశయింపచేసుకుంటూ |
| ఊరకుండినన్ | = | అడగకుండా ఉన్నప్పటికీ |
| గుట్టుగ | = | రహస్యముగ |
| లక్ష్మిన్ | = | సంపద |
| పొందు | = | పొందుతాడు. |

భావం - దయాసముద్రుడా ! తరిగొండ నృసింహదేవా! వివేకి అయినవాడు తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో అనాథలను,నిరుపేదలను కసరుకోక ఆప్యాయతతో లాలిస్తూ అన్నం పెడతారు.అలాంటి సహృదయుణ్ణి సంపదలకు అధిదేవత అయిన లక్ష్మి గుట్టుచప్పుడు కాకుండా వచ్చి వరిస్తుంది. దీనులకు చేసే అన్నదానానికి ఇంతటి ప్రాశస్త్యం ఉందని తాత్పర్యం.

**15. క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×4=4**

**i) హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు?**

జ. అయ్యలరాజు రామభద్రుడు రామాభ్యుదయంలో హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని వర్ణిస్తూ,కళ్ళకు కట్టినట్టు చూపడంకోసం సందర్భానికి తగిన పదాలను, అలంకారాలను ఎన్నుకోవడం కవి చేసిన చమత్కారం.

హనుమంతుడు సీతాన్వేషణకు బయలుదేరాడు.తన శరీరాన్ని పెద్దగా పెంచాడు. అతడడుగులు వేసినచోట పిడుగు పడ్డట్టు కొండరాళ్ళు పగిలిపోయాయి.చేతితో చరచినపుడు ఏనుగులు,సింహాలు బెదిరి పారిపోయాయి.హనుమంతుడు చేసిన ఈ చేష్టల వర్ణన స్వభావోక్తి అలంకారంలో ఉంది.

కొండమీదనుండి హనుమంతుడు ఒక్క ఊపున పైకెగరగానే చూసేవాళ్ళందరికీ హనుమంతుడు కాక కొండ ఆకాశానికెగిరిందేమో అనిపించింది.

హనుమంతుడు ఎగురుతున్నపుడు వచ్చిన తీవ్రమైన గాలికి సముద్రం రెండు పాయలుగా చీలి పాతాళ లోకం తలుపులు తెరుచుకున్నట్లుయింది. ఆ పాయ రాబోయే కాలంలో రాముడు కట్టబెయే సేతువుకు దారంతో కొలుస్తున్నట్లుంది.రాముడి కోపం

లంకవరకూ పారడానికి తవ్విన కాలువలాగా ఉన్నది.భూమికి కొత్త వస్త్రమిచ్చి పాత నల్లని వస్త్రము చించినట్లున్నది.ఇవి ఉత్ప్రేక్షలు.రామభద్రకవి ఊహాశక్తి అద్భుతం.

**ii) కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు కదా ! 'కోపం -మనిషి విచక్షణను నశింపజేస్తుంది.' అనే అంశం గురించి వ్రాయండి.**

జ. మానవుల్లో చాలా ప్రమాదకరమైన దుర్గుణం కోపం. ఇది మానవుడిని ఎప్పుడూ ప్రశాంతంగా ఉండనీయదు. ఆత్మీయుల అనురాగానికి, సోదరుల మధ్య, స్నేహితుల మధ్య ఆత్మీయతా అను బంధాలు దెబ్బతీయడానికి. ఇలా కోపం ఎన్నో అనర్థాలను కలిగిస్తుంది. ఇలాంటి కోపాన్ని అధిగమిస్తే ఎన్నో అద్భుత విజయాలను పొందవచ్చు. ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. కోపం వల్ల వ్యక్తి తన ఆలోచనా శక్తిని కోల్పోతాడు. మంచి చెడుల విచక్షణను కోల్పోయి మృగంగా మారుతాడు. చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించుకోలేకపోతాడు. మితిమీరిన కోపం తనకు , తనవారికి అనర్థాలను కలిగిస్తుంది. అందుకే ''తన కోపమె తన శత్రువు - తన శాంతమె తనకు రక్ష'అని సుమతీ శతకకారుడు అంటాడు.

కోపం రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మనం కోరుకున్నది దొరక్కపోవడం, కోరుకున్నది లభించకపోవడం, ఇష్టం లేనిది జరగడం, మాటకు మాట ఎదురు చెప్పడం, చెప్పిన మాటను ధిక్కరించడం, తన అంచనాలు తలక్రిందులు కావడం.. ఇలాంటివి ఎన్నో కారణాలుగా చెప్పవచ్చు. కోపం వల్ల మానవుడు నిగ్రహాన్ని కోల్పోతాడు. క్షణికమైన కోపం వల్ల చిక్కుల్లో పడవలసి వస్తుంది. ఆత్మీయులందరూ క్రమంగా దూరమౌతారు. అభిమానించే వ్యక్తులు దొరకరు. సమస్యలనుండి దూరంగా పారిపోవలసి వస్తుంది. సర్వ అనర్థాలకు కారణమైన ఈ కోపాన్ని తగ్గించుకోవాడానికి మానవుడు ప్రయత్నించాలి.

**16. క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వాక్యాలు వ్రాయండి. 2×3=6**

**i) బలిమందిరంబు వాకిలియొ యనగన్.**

**పరిచయం** - ఈ వాక్యం అయ్యలరాజు రామభద్రుడు రచించిన రామాభ్యుదయం ఆరవ అశ్వాసం నుండి గ్రహించిన 'సముద్ర లంఘనం' పాఠంలోనిది.

**సందర్భం** - హనుమంతుడు పైకెగరగానే అతడి పిక్కలనుండి వెలువడిన పెద్దగాలికి సముద్రం రెండు పాయలుగా చీఇపోయిందని వర్ణించే సందర్భంలోనిది.

**వివరణ** - సముద్రం అడుగున ఉండే పాతాళలోకం బలి నివాస స్థలం.హనుమంతుడు సముద్రంపై వేగంగా ఎగురుతూ ఉంటే వచ్చిన గాలికి సముద్రం చీలి,ఆ పాతాళ లోకంలోని బలి ఇంటి వాకిలి తెరచుకున్నట్లుందని అర్థం.

**ii) అన్నీ అసాధారణ పర్వదినాలే.**

**పరిచయం** - ఈ వాక్యం విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ' అనే పాఠంలోనిది.

**సందర్భం** - అరుపుల నుండి అర్థవంతమైన మాటలు నేర్చిన రోజు,ఆ మాటలతోజానపదాలు అల్లిన రోజు,సారవంతమైన భూమి నుండి పటలు పండించుకున్నరోజు... ఈ విధంగా ఎన్నో మంచిపనులు జరిగిన రోజులన్నీ గొప్పవేనని కవి వివరించిన సందర్భంలోనిది.

**భావం** - మానవజీవన పరిణామ చరిత్రలో నిలిచిన అసాధారణ సంఘటనలు జరిగిన ప్రతి దినమూ శుభదినమేనని పై వాక్యానికి భావం.

**iii) సత్కార్యమ్ములన్ జేయగా అనువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా!**

**పరిచయం** - ఈ వాక్యం వడ్డాది సుబ్బారాయ కవి రచించిన'చింతామణి శతకం' నుండి గ్రహించబడిన 'శతక మధురిమ' అనే పాఠంలోనిది.

**సందర్భం**- మానవుడు తన శరీరాన్ని,ఆత్మను ఏవిధంగా అభిమానిస్తాడో,అదే విధంగా తన భాషను,మతాన్ని,ఆచారాన్ని అభిమానించేటట్లు చూడమని భగవంతుని కవి ప్రార్థించిన సందర్భంలోనిది.

**భావం** - భాషను,మతాన్ని,ఆచారాన్ని అభిమానించడానికి సాధనాలైన మంచి పనులను చేసేటట్లు తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించుమని కవి భగవంతుని ప్రార్థించెనని భావము.

**iv నీ యాయు స్సూత్రము లేవ త్రుంచుకొనెదో?యౌద్ధత్యమోర్వన్ జుమీ!**

**కవి పరిచయం**- ఈ వాక్యం డా. గడియారం వేంకటశేష శాస్త్రి గారు రచించింన 'శ్రీ శివభారతము' తృతియాశ్వాశములోనిది. మాతృభావన పాఠ్యభాగంలోనిది.

**సందర్భం** - 'కళ్యాణి' దుర్గం రాణివాసానిన్న బంధించి తెచ్చిన అప్పాజ సోందేవుడుని ఉద్దేశించి పలుకు సందర్భంలోనిది.

**భావం** - విజయగర్వం మత్తులో చెలరేగినీ ప్రాణానికి నీవే ఆపదకొని తెచ్చుకుంటావా? నీవుచేసిన పనిని నేను సహించను.

**17. క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానం వ్రాయండి 2×5=10**

**i) దశరథుడు చేసిన పుత్రకామేష్టి యజ్ఞఫలితమేమిటి?**

జ. సరయూనదీ తీరంలో ''కోసల''దేశం ఉంది.దాని ముఖ్య నగరం 'అయోధ్య'. దాన్ని దశరథ మహారాజు పాలిస్తున్నాడు.దశరథుడు ధర్మ పరాయణుడు. ఇతని పాలనలో దేశం భోగభాగ్యాలతో విలసిల్లేది. ప్రజలు సుఖంగా ఉండేవారు. దశరథునకు సంతానం లేదు. సంతానం కోసం ఆయన అశ్వమేధయాగం చేద్దామనుకున్నాడు.

దశరథుని మంత్రి సుమంత్రుడు అందుకు ఋష్యశృంగమహర్షిని పిలవమన్నాడు.ఋష్యశృంగుడు మూడురోజులు అశ్వమేధయాగం చేయించాడు. పుత్రులకోసం యజ్ఞం చేయించమని దశరథుడు ఋష్యశృంగుని కోరాడు. ఇంతలో దేవతలు రావణాసురుడు తమను చిత్రహింస పెడుతున్నాడని బ్రహ్మకు చెప్పారు. రావణాసురుని బాధ తప్పే ఉపాయం చెప్పమని, దేవతలు బ్రహ్మను కోరారు.

బ్రహ్మ, దేవతలతో రావణాసురునికి మానవులవల్లనే మరణం ఉందని చెప్పాడు. ఇంతలోశ్రీ మహావిష్ణువు వచ్చాడు.దేవతలు మానవుడిగా పుట్టి రావణాసురుని సంహరించమని విష్ణుమూర్తిని కోరారు.దశరథ మహారాజు ముగ్గురు భార్యలకూ నాలుగురూపాలలో పుత్రుడిగా పుట్టమని దేవతలు విష్ణువును కోరారు. విష్ణువు వారికి అభయం ఇచ్చాడు.

దశరథుడికి పుత్రకామేష్టి యజ్ఞకుండం నుండి,బ్రహ్మ పంపించగా ఒక దివ్యపురుషుడు

బంగారు పాత్రతో దివ్యపాయసం తీసుకొని వచ్చాడు. ఆ పాయసపాత్రను అతను దశరథుడికి ఇచ్చాడు.దశరథుడూ పాయసాన్ని తన భార్యలయిన కౌసల్య,సుమిత్ర, కైకేయిలకు పంచారు. కౌసల్యకు రాముడు, సుమిత్ర, కైకకు భరతుడు సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు పుట్టారు.

**ii) రావణుడు మరీచుని సాయంతో సీతాదేవిని అపహరించిన వృత్తాంతాన్ని వివరించండి.**

జ. సీతారాములు పంచవటిలో సుఖంగా జీవిస్తున్నారు. రావణుని చెల్లెలు శూర్పణఖ అక్కడకు వచ్చి రాముడి అందానికి మోహపడి తన్ను భార్యగా స్వీకరించమని రామున్ని కోరింది. లక్ష్మణుడు శూర్పణఖముక్కుచెవులు కోశాడు.శూర్పణఖ దండకారణ్యంలో వున్న సోదరుడు ఖరుడికి ఆ విషయం చెప్పింది.ఖరుడు పంపిన యోధులను ఖరధూషణులను మొత్తం 14000 మంది రాక్షసులను ఘడియలో చంపాడు.

'అకంపనుడు' అనే గూఢచారి దండకలో రాక్షస సంహారం జరిగిందని రావణునకు వార్త చేర్చాడు.రావణుడు రామున్ని చంపుతానన్నాడు.రామున్ని చంపడం దేవాసురలకు కూడా అసాధ్యంఅని అకంపనుడు చెప్పాడు. సీతను అపహరించమని సూచించాడు. రావణుడు మరీచుని సాయం అడిగాడు. మరీచుడు రామున్ని కవ్వించవద్దని రావణునికి సలహా చెప్పాడు. శూర్పణఖ తన అన్న రావణుడికి సీతను అపహరించమని చెప్పింది.

రావణుడు తిరిగి మరీచుని దగ్గరికు వెళ్ళి సీతాపహరణకు బంగారు లేడిగా మారి తనకు సాయం చేయమని అడిగాడు.మారీచుడు హితం చెప్పినా రావణుడు వినలేదు. తనకు సాయ పడకపోతే మారీచుని చంపుతానన్నాడు. దానితో మారీచుడు బంగారు లేడిగా మారి రాముడి ఆశ్రమప్రాంతంలో తిరిగాడు. సీత బంగారులేడిని చూచి ముచ్చట పడింది. ఆ బంగారు లేడిని పట్టితెమ్మని సీత రాముని కోరింది. అది మాయలేడి అని లక్ష్మణుడు చెప్పాడు. రాముడు సీత మాట కాదనలేక లక్ష్మణుని సీతకు కాపలాగా వుంచి,తాను లేడి కోసంవెళ్ళాడు.మాయలేడి రామునికి దొరకలేదు. రాముడు దానిపై బాణం వేశాడు. మాయలేడి చస్తూ "హా సీతా! హా లక్ష్మణా! అని అరిచింది. ఆ ధ్వని విని సీత రాముడు ఆపదలో చిక్కుకున్నాడని లక్ష్మణుడిని రామునికిసాయంగా వెళ్ళమని చెప్పింది.లక్ష్మణుడు కాదంటే అతన్ని సీత నిందించింది. లక్ష్మణుడు సీతను వదిలి వెళ్ళాడు. ఇదే అదనుగా రావణుడు సన్యాసి వేషంలో సీత వున్న ఆశ్రమానికి వచ్చి తను రావణుడుని అని చెప్పి సీతను బలవంతంగా లంకానగరానికి తీసుకొని వెళ్ళాడు.

**iii)** రామ సుగ్రీవుల మైత్రిని గురించి వ్రాయండి.

జ. వాలిసుగ్రీవులు అన్నదమ్ములు రామలక్ష్మణులు సుగ్రీవునితో మైత్రి చెయ్యాలని సుగ్రీవుడు వుంటున్న ఋష్యమూక పర్వతం దగ్గరకు వచ్చారు. సుగ్రీవుడు రామలక్ష్మణులను చూసి వాలి తనను చంపడానికి పంపిన వారని భయపడ్డాడు.రామలక్ష్మణులను గురించి తెలుసుకోమని తన మంత్రి హనుమంతుణ్ణి సుగ్రీవుడు పంపాడు.హనుమ సన్యాసి రూపంలో రామలక్ష్మణుల దగ్గరకు వచ్చాడు. హనుమంతుడు సుగ్రీవుణ్ణి గురించి రామలక్ష్మణులకు చెప్పి తాను సుగ్రీవుని మంత్రినని తన పేరు హనుమంతుడని చెప్పాడు.హనుమమాటల్లోని నేర్పును

రాముడు మెచ్చు కున్నాడు. హనుమతో లక్ష్మణుడు తమకు సుగ్రీవుని సాయం కావాలని చెప్పాడు. హనుమ రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకొని సుగ్రీవుని వద్దకు తీసుకు వచ్చాడు. శ్రీరామసుగ్రీవులు అగ్ని సాక్షిగా స్నేహితులు అయ్యారు.

సుగ్రీవుడు రామునితో 'ప్రాణమిత్రునిగా వుందాం' అని చెప్పి తనకు భయంలేకుండా అభయం కావాలి అన్నాడు. వాలిని చంపుతానని రాముడు మాట ఇచ్చాడు. సుగ్రీవుడు రామునితో ' ఒక రాక్షసుడు స్త్రీ ని బలవంతంగా తీసుకు పోవడం తాను చూశానని ఆమె "రామా! లక్ష్మణా!"అని గట్టిగా అరుస్తుండగా తాను విన్నానని చెప్పి ఆమె జారవిడిచిన నగల మూటను తెప్పించి రాముడికి చూపించాడు. రాముడు ఆనగలను చూసి ఏడ్చాడు. లక్ష్మణుడు ఆ నగలలోని కాలి అందెలు తన వదిన సీతమ్మవే అన్నాడు.

సుగ్రీవుడు సీతను వెతికించడానికి రావణుని చంపడానికీ,రాముడికి సాయం చేస్తానన్నాడు. రామ సుగ్రీవులు ప్రాణమిత్రులు అయ్యారు. శ్రీరాముడు కాలిబొటన వ్రేలుతో దుందుభి శరీరాన్ని పది యోజనాల దూరం చిమ్మి వేశాడు. ఒక్క బాణంతో ఏడు తాటిచెట్లను కూల్చి రాముడు సుగ్రీవునికి తన బలంపై నమ్మకం కలిగించాడు. సుగ్రీవుడు రామలక్ష్మణులతో కలిసి కిష్కింధకు వెళ్ళి వాలిని యుద్ధానికి పిల్చాడు.వాలి సుగ్రీవులుఒకే పోలికగా ఉన్నారు. అందువల్ల రాముడు వారిని గుర్తించ లేక బాణం వేయలేదు.సుగ్రీవుడు ఓడి పోయాడు. రాముడుఒకే పోలిక అందువల్ల రాముడు సుగ్రీవుని మెడలో "నాగ కేసరపు లత"ను వేయించాడు.ఓడిపోయిన సుగ్రీవుడు వాలిని మరలా యుద్ధానికి పిల్చాడు. రాముని సాయంతో సుగ్రీవుడు వచ్చాడనియుద్ధానికి వెళ్ళవద్దని వాలికి అతడి భార్య తార చెప్పింది. వాలి సుగ్రీవులకు భయంకర యుద్ధం జరిగింది.రాముడు విషసర్పం వంటి బాణాన్ని వాలిపై వేసి సంహరించాడు.

సుగ్రీవుడు కిష్కింధకు రాజు అయ్యాడు. సుగ్రీవుడు సీతను వెతికించడానికి వానరవీరులను పిల్చాడు. అన్ని దిక్కులకు సీతాన్వేషణకోసం పంపాడు.దక్షిణ దిశకు వెళ్ళిన వానరులకు సంపాతి పక్షి కనపడింది. సంపాతి పక్షి దివ్యజ్ఞానంతో రావణుని వృత్తాంతాన్ని వానరులకు చెప్పింది.

**iv) రామరావణ యుద్ధాన్ని వివరించండి.**

హనుమంతుని భుజాలపై కూర్చుండి,రాముడు రావణునితో యుద్ధం చేశాడు.రాముని పరాక్రమం ముందు, రావణుని ధనస్సు, కిరీటం దాసోహం అన్నాయి. రాముడు రావణునిపై దయతలచి, "నీవు యుద్ధంలో అలసిపోయావు . విశ్రాంతి తీసుకొని రేపురా, నా బలం తెలుస్తుంది" అన్నాడు. రావణుడు అంతఃపురానికి వెళ్ళి తమ్ముడు కుంభకర్ణుని నిద్ర నుండి లేపాడు. కుంభకర్ణుడు యుద్ధానికిసిద్ధమై వానరులనుచావగొడుతున్నాడు.

**రావణుని యుద్ధం** - రావణుడు ప్రళయకాల రుద్రుడిలా విజృంభించాడు.వానరులు పారి పోతున్నారు. సుగ్రీవుడు విరూపాక్షుడిని,మహోదరుడిని సంహరించాడు.రామలక్ష్మణులతో రావణుడిని చంపడానికి బల్లెం ఎత్తాడు. అప్పుడు లక్ష్మణుడు రావణుడిపై బాణాలు వేశాడు.

రావణుడు లక్ష్మణునిపై‘శక్తి’ అనే ఆయుధాన్ని ప్రయోగించాడు.శ్రీరాముడు‘శక్తి’నివేడుకున్నాడు. శక్తి తన ప్రాణశక్తిని  కోల్పోయింది.శక్తి లక్ష్మణుని మాత్రం తాకింది. అతడు నేలపై పడ్డాడు. రాముడు ఆ శక్తిని లాగి విరిచివేశాడు. రాముడు విజృంభించాడు. దానితో రావణుడు పరుగు పెట్టాడు. పడిపోయిన లక్ష్మణుని చూసి, రాముడు విలవిలలాడాడు.

సుషేణుడు లక్ష్మణుడు చనిపోలేదని చెప్పాడు.సుషేణుని సూచన ప్రకారం హనుమ ఓషదులు తెచ్చాడు.ఓషధీ ప్రభావంతో లక్ష్మణుడు లేచాడు.ఇంద్రుడు మాతలితో పాటు తన దివ్య రథాన్ని రాముని కోసం పంపాడు.రాముడు రథం ఎక్కాడు. రామరావణులు సమంగా యుద్ధం చేసారు.రాముడు విజృంభించాడు. దానితో రావణుడి రథసారధి రావణుడిరథాన్ని పక్కకు మరలించాడు.రావణుడు సారధిని మందలించాడు.తిరిగి రావణరథం రాముని ముందు నిలిచింది అగస్త్యుడు దేవతలతో అక్కడకు వచ్చి, రాముడికి ‘ఆదిత్య హృదయ మంత్రం’ ఉపదేసించాడు.

రాముని బాణానికి రావణుని తలలు నేలరాలి తిరిగి మొలుస్తున్నాయి. రావణునిపై బ్రహ్మాస్త్రాన్ని వేయమని మాతలి రామునికి చెప్పాడు. రాముడి బ్రహ్మాస్త్రంతో రావణ సంహారం జరిగింది.

****